రైతులు ఆదాయం రెట్టింపు కావాలి

వినూత్న పద్దతుల్లో పంటలు పండించాలి
మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: రాష్ట్రంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి సెంచూరియన్ విశ్వవిద్యాలయం దోహదపడాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో రైతు సమ్మేళనం- కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అది లాభసాటిగా మారేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని విశ్వవిద్యాలయం రైతులకు అందించాలన్నారు. ఇక్కడ వ్యవసాయంతోపాటు అనుబంధ పరిశ్రమలైన పందుల పెంపకం వంటి వాటి ద్వారా కూడా రైతులు ఇతర మార్గాలలో ఆదాయం పొందవచ్చని అన్నారు. రైతులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ మట్టి లేకుండా వ్యవసాయం, గాలితో పంటలు పండించడం వంటి అత్యధిక విలువైన పంటలు సాగు చేయవచ్చని అన్నారు. వీటిని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టామన్నారు. విద్యావంతులైన యువకులు ఇటువంటి పద్దతుల్లో పంటలు పండించవచ్చున్నారు. ఏడాదికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు. విజయనగరం, గజపతినగరం, నెల్లిమర్ల నియోజకవర్గాలలో గ్రామాలను దత్తత తీసుకొని నూతన పద్దతులను అక్కడ రైతులకు వివరిస్తామన్నారు. మరో గౌరవ అతిథి విజయనగరం ఎమ్మెల్యే అధితి గజపతిరాజు మాట్లాడుతూ ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి నాలుగేళ్లలోనే మంచి కోర్సులను ప్రవేశపెట్టడమే గాకుండా రైతులను ఉపయోగపడేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ పరిణామమన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మరో గౌరవ అతిథి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జనసేన నేత లోకం ప్రసాద్ వివిధ ల్యాబ్ లను విద్యార్థుల స్టాళ్లను తిలకించి అభినందించారు. రైతులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా సిటీ స్మార్ట్ మోడల్ ల్యాబ్, ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చేతుల మీదుగా మరో రెండు ల్యాబ్ లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాదిమంది రైతులు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్ల ఆరోపణలు పూర్తిగా అవాస్తవం....

సమగ్ర శిక్ష అదనపు పదక సమన్వయకర్త ఏ రామారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందిని అధికారులు నియమించారని దీనిలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 55 ఖాళీలను భర్తీ చేయడం జరిగిందని వీరు నుండి ఓ అధికారి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వచ్చాయని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని సమగ్ర శిక్ష అదనపు పదక సమన్వయకర్త ఏ రామారావు అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ తను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ ఎటువంటి అవినీతి జరగలేదన్నారు. ఇటీవల ప్రభుత్వం కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రభుత్వం నియమించిందన్నారు. దీనికి సంబంధించి అక్రమ వసూళ్లు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు . దీనికి సంబంధించి తన శాఖలో ఎవరైనా అలాంటి అక్రమ వసూలు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు ఎవరైనా తమ వద్దకు నిర్భయంగా రావాలని కోరారు. ఉద్యోగుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి అక్రమ వసూళ్లు జరిగినట్టు తమ దృష్టికి రాలేదు అన్నారు

ప్రభుత్వ మోసాలపై అవగాహన

కోటి సంతకాల సేకరణకు పెరుగుతున్న ప్రజా మద్దతు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట, చామలాపల్లి, కరకవలస, ఎన్కెఆర్పురం గ్రామాల్లో శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీబీ చైర్మన్ వీవీ చిన రామునాయుడు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరు జగన్నాథం,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఎక్స్ కోఆపరేటివ్ ప్రెసిడెంట్ గండి రామ్మూర్తి, జేఏసీఎస్ కన్వీనర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అన్యాయాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటువరం చేయరాదని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్, వైసీపీ నాయకులు చామంతుల గంగాధర్,ముచ్చకర్ల చిన్ననాయుడు, చంద్ర రావు, వాకాడ ఈశ్వరరావు, చీపురుపల్లి రమణ,కండివల్లి పెదనాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు బాడంగి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-బాడంగి: జడ్పీ హైస్కూల్ బాడంగి విద్యార్థులు క్రీడారంగంలో మరోసారి ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయులు భక్తి సత్యనారాయణ తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో విజయాలు సాధించి మొత్తం 14 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని అన్నారు.. రన్నింగ్, సాఫ్ట్ బాల్, బేస్ బాల్, కబడ్డీ వంటి పలు క్రీడా విభాగాల్లో బాడంగి విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించారని తెలిపారు. 400 మీటర్ల రన్నింగ్ విభాగంలో భానుప్రసాద్, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. కబడ్డీ విభాగంలో విజయలక్ష్మి, పవన్, రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు.సాఫ్ట్ బాల్‌లో మణికంఠ, రమ్య, ప్రతాప్,ప్రసన్న ఉమా మహేష్, రేవతి రాష్ట్రస్థాయి వేదికపై పోటీపడుతున్నారని ఆయన తెలిపారు. బేస్ బాల్‌లో రమ్య, ప్రసన్న, లవ కుమార్, మణికంఠ, నిఖిల్ లోకేష్, వైదేహి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. విద్యార్థుల విజయంపై పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు పిడిలు రాము, లోకేష్, రత్నాకర్ లను అభినందించారు. క్రీడా శిక్షణకు విద్యార్థులు చూపుతున్న క్రమశిక్షణ, సాధన సామర్థ్యం అభినంద నీయమని రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతూ జాతీయ స్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, గ్రామస్థులు కూడా విద్యార్థుల విజయంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పార్టీలకు అతీతంగా కష్టంలో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకుంటున్న కూటమి ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర -బొబ్బిలి: నియోజక వర్గంలో ఎవరికైనా కష్టం వస్తే మొదట గుర్తుకువచ్చే పేరు బేబీనాయన వారు ఏ రాజకీయ పార్టీకి సానుభూతి పరుడో అనే ఆలోచన తన మనసులోకి రానివ్వకుండా, కష్టం అని వచ్చే ప్రతిఒక్కరికీ సహాయపడతారు. నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) శనివారం బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు కొల్లి రేవతి కి 1,25 వేల,921 రూపాయలు, గంటా నారాయణమ్మ కి 1 ఒకలక్ష 24 వేల, 520 రూపాయలు, పప్పల శాంతమ్మ కి 1 ఒక లక్ష,20 వేల,389 రూపాయలు, గుల్లిపల్లి రజని కి1,16,158రూపాయలు, చుక్క గగన్‌కి రూ97 వేల358రూపాయలు, గుంటకుమారి కి55వేల, 684 రూపాయలు, మత్స ధనలక్ష్మికి 51 వేల, 048 రూపాయలు, అలజంగి దినేష్ కి 90వేల, 405 రూపాయలు, కుచ్చర్లపాటి వెంకట కృష్ణమూర్తి రాజు కు రూ50 వేలు, కోవలల్లారి నాగరత్నం కి 49, వేల 811 రూపాయలు, లొట్టి కళాధర్ రావు 40 వేల,787 రూపాయలు,?బొడ్డు కావ్య కి 30 వేలు, చీకల మోహనరావు కి 25 వేలు, లెంక లక్ష్మి కి 23 వేల,400 రూపాయలు, చెక్కులను ఎమ్మెల్యే బేబినాయన చే పంపిణీ చేశారు.

సమాన పనికి..సమాన వేతనం ఇవ్వాలి..

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర చైర్మన్ భానోజీ రావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసీ రాష్ట్ర చైర్మన్ దూసి భానోజీ రావు డిమాండ్ చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసీ చైర్మన్ గండిపల్లి మహేంద్ర అధ్యక్షతన శనివారం స్థానిక కేఎల్ పురం కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల మహాజన జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ రాష్ట్ర చైర్మన్ భానోజీ రావు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సర్వీసు రూల్స్ తో పాటు సెర్ప్, మెప్మా ఉద్యోగులకు అమలు చేస్తున్న హెచ్ ఆర్ పాలసీను అందరికీ అమలు చేయాలని కోరారు.పీఆర్సీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీసం వేతనం కింద ఆఫీసు సబార్డినెట్ కు ఉన్న 26 వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కు 28 వేలు, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కు రూ.30 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ప్రైవేటు ఏజెన్సీలు కింద పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో కలపాలని డిమాండ్ చేశారు. ఏడాదికోసారి వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్ పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్నట్లు సాధారణ, మెడికల్ సెలవులు అమలుచేయాలని, మెటర్నిటీ సెలవులు, హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. అర్హతను బట్టి ఉద్యోగొన్నతలు,కారుణ్య నియామకాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ ఇచ్చి బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దహన సంస్కార ఖర్చులు రూ.30 వేలకు పెంచాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగ విరమణ భృతి కింద కనీసం రూ. 20 లక్షలు ఇవ్వాలని భానుజీ రావు డిమాండ్ చేశారు. అనంతరం విజయనగరం జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా చైర్మన్గా జి.మహేంద్ర బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి శ్రీను,జిల్లా కోశాధికారిగా పి.గోపాల్ కార్యవర్గ సభ్యులుగా 15 మందిని నియమించారు. ఈ సభకు విచ్చేసిన రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి పి గురునాథ్, వైస్ చైర్మన్ కేవై దివాకర్ బాబు, ట్రెజరర్ యు అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఏ రంగ భాస్కర్ , శివ దేవి ఎగ్జిక్యూటివ్ మెంబర్ నిరంతర పోరాటాల ద్వారా సాధించుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో నాగళ్ళవలససబ్ స్టేంషన్ పరిధి లో 11 కేవీ జమ్ము, తోంద్రంగి, సదానందపురం, నాగలవలస ,ఫీడరు పై ఉన్న అన్ని గ్రామాలకు అనగా జమ్ము, జమ్ము పేట, నాగలవలస, సదానంద పురం, గొలగాం, తాటిపూడి, గిరిడా, చిన్నగల వలస, తోంద్రంగి, మిగిలిన అన్ని గ్రామాలకు గ్రామాలకు విద్యుత్ కు అంతరాయం కలుగును. విద్యుత్ లైనులో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును. పై విషయమును ప్రజలందరూ గమనించగలరు.విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని విజయనగరం టౌన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. త్రినాధరావు తెలిపారు.

రహదారి మంజూరు కై ఎమ్మెల్యేకు రైతుల వినతి

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి లోని దొండపర్తి జంక్షన్ నుంచి గొర్లి వారి కళ్లాల మీదుగా రాగుడ్డు వెళ్లే రహదారికి నిర్మాణ నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరుతూ రైతులు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి విన్నవించారు. శనివారం లక్కవరపుకోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జామి కి చెందిన రైతులు భారీ సంఖ్యలో తరలివెళ్లి తమ రహదారి పరిస్థితిని ఆమెకు వినతి రూపంలో అందజేశారు. పదుల సంఖ్యలో ఉన్న తామంతా నిత్యం రహదారి అధ్వానంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. గత ఎన్నికల ముందు ఈ రహదారిని మరమ్మత్తులను చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మండల టీడిపి ప్రధాన కార్యదర్శి వర్రి రమణ ఆధ్వర్యంలో రైతులంతా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి, టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కే. రాంప్రసాద్ కు తమ వినతిని అందజేశారు. త్వరలోనే రోడ్డు పనులు చేపట్టి మీ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దంపతులు హామీ ఇవ్వడంతో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు.

జిందాల్ యాజమాన్యం చేస్తోన్న భూ దోపిడి ఆపాలి..

కోర్టు తీర్పు వచ్చేవరకు అన్నీపనులు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర -శృంగవరపుకోట(రూరల్): మండలంలో బొడ్డవర ప్రాంతం లో జిందాల్ యాజమాన్యం కంపెనీ పేరుతో చేస్తున్న భూదోపిడి తక్షణమే ఆపి, కోర్ట్ తీర్పు వచ్చే వరకూ సేకరించిన భూముల్లో అన్నీ పనులు నిలుపుదల చేయాలి అని, జి.ఓ నెంబర్ 14 రద్దు చేసి భూ బదలాయింపు ఆపాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ డిమాండ్ చేసారు బొడ్డవరలో నిర్వాసిత శిబిరం వద్ద మాట్లాడుతూ. సహకరించిన భూమిని కంపెనీ కట్టని యెడల అధికారికంగా నిర్వాసితులకు తమ భూమి తమకు ప్రభుత్వం అప్పగించాలని కోరారు, జిందాల కోసం సేకరించిన భూమిని జీవో నెంబర్ 14 ద్వారా ఎటువంటి బదలాయింపు చెయ్యొద్దని డిమాండ్ చేశారు. కోర్టులో తీర్పు వచ్చేవరకు మా భూముల్లో ఎటువంటి పనులు చేసిన అడ్డుకుంటామని, అప్పటి వరకూ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు. నిర్వాసితులు మాట్లాడుతూ భూములు కోల్పోయిన తమకు ప్రభుత్వాల నుంచి గాని అధికారుల నుంచి కానీ స్పందన రావడం లేదని మండిపడ్డారు. ఎంఎస్ఎంఇ పార్క్ ల పేరుతో జిందాల్ యాజమాన్యం తమ భూములు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తుంది అని ఆరోపించారు. 18 సంవత్సరాలగా తమ భూములు తమ అధీనంలో ఉన్నాయని, తాము సాగు చేసుకుంటున్నామని అని అన్నారు. జిందాల్ కంపెనీ దౌర్జన్యం గా తమ పంట పొలాల్లో ప్రవేశిస్తూ నాశనం చేయడం తాము సహించము అని అన్నారు. ఈ విషయం పై ఫిర్యాదు చేసినా అధికారుల నిర్లక్ష్యం తగదు కలెక్టర్ కి జిందాల్ ల్లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లు రద్దు చేయమని దరఖాస్తులు ఇచ్చాము అని కానీ కలెక్టర్ ఆ చట్టాన్ని గుర్తించలేదన్నారు ఆ దరఖాస్తులను పరిశీలించి వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి తమ భూములు తమకి అధికార పూర్వకంగా బదిలీ చేయాలి అని డిమాండ్ చేసారు. తమకి న్యాయం జరిగే వరకూ పోరాడుతాం అని , తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు.గత 142 రోజుల గా నిరసన తెలియజేస్తున్నా ప్రభుత్వాలు పట్టనట్లు ఉన్నాయి ని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల భూములు నిర్వాసితులకు ఇచ్చేవరకు పోరాడుతామన్నారు.

సీఎం ఆర్ఎఫ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర -లక్కవరపుకోట: ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద మధ్యతరగతి వర్గాలకు ఉపశమనమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో 22 మంది అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఉన్నవారికి ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ 22 మంది లబ్ధిదారులకు గాను రూ.12,90, 054లు మంజూరు అయిందని అనారోగ్యంతో బాధపడుతూ ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, తన క్యాంప కార్యాలయంలో భీమా లేని కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేత్రత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరయ్యే విధంగా తన వంతుగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కృషి ఫలితంగానే తమ ఆరోగ్యం బాగు చేసుకునేందుకు సహాయ సహకారాలు అందించారని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్, రాయవరపు చంద్రశేఖర్, జి ఎస్ నాయుడు, గొంప వెంకటరావు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, పొట్ట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో సత్తాచాటిన గరివిడి విద్యార్థులు

విశాలాంధ్ర-గరివిడి: విజయవాడ నగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో గరివిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో ఆ పాఠశాలకు చెందిన కడగల కిశోర్, గురాన దిలీప్, మాదుగుల అఖిల్, ఆరంగి ఉన్ముక్త రజత పతకాలను సాధించి గర్వకారణంగా నిలిచారు.విద్యార్థుల ఈ విజయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. నిర్మల, మండల విద్యాశాఖ అధికారి పి. రామారావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారిని శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. ఉదయకుమార్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు.

భోగాపురం సీహెచ్‌సీ అభివృద్ధిపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమీక్ష

విశాలాంధ్ర -భోగాపురం: సుందర పేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మౌలిక వసతులు, వైద్య సేవల మెరుగుదలపై నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్. పద్మశ్రీ రాణి ఎమ్మెల్యేకు ఆసుపత్రి అభివృద్ధి, అవసరాలు, సౌకర్యాల విస్తరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా సీహెచ్‌సీ అభివృద్ధికి అవసరమైన భవన మరమ్మతులు, పరిశుభ్రత, ప్రహరీ గోడ నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, రోగులకు ప్రాథమిక వసతులు వంటి అంశాలపై ఎమ్మెల్యే కీలక సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. అలాగే, రక్త నిల్వ కొరత నివారణ కోసం రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి సమగ్రాభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.హాస్పిటల్ సూపెరిండెంట్ సి.హెచ్ వెంకటరమణ, వైద్యులు, హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సభ్యులు,బొల్లు త్రినాథ్, రాధాకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్: 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలోని విజ్జీస్టేడియంలో జరుగుతున్న "రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలను శనివారం విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి. విద్యతో పాటు క్రీడలూ సమాన ప్రాధాన్యం కలిగినవిగా భావించాలి" అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారు. క్రీడాశాఖ అధికారులు, పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదాస జయంతి

విశాలాంధ్ర-విజయనగరం : శ్రీ భక్త కనకదాస జయంతిని జిల్లా రెవెన్యూ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ), జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన జయంతి ఉత్సవమునకు జిల్లాలో గల బిసి సంక్షేమ శాఖ సహాయ వెనుకబడిన సంక్షేమ అధికారులు, వసతిగృహ సంక్షేమ అధికారులు కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

నిత్యం నరకం ఈ ప్రయాణం

- ఫ్రీ లెఫ్ట్ లకు దారేది ?
- పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరేదప్పుడు?
- ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటోవాలాల రద్దీ..
- ప్రధాన రహదారుల్లో జఠిలమవుతున్న

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలో ప్రయాణం చేయాలంటే నిత్యం నరక ప్రాయంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ కు పోలవరం ప్రాజెక్టు సమస్య ఏ విధంగా ఉందో పట్టణంలో ట్రాఫిక్ సమస్య కూడా అదే తీరుగా ఉన్నట్టుగా ఉంది. ఎటు చూసినా వాహనాలతో నిరంతరం రద్దీగా కనబడుతుంది. ఇక ఆటో వాళ్ల గురించి అడగనవసరమే లేకుండా పోతుంది. గతంలో ఎస్పీగా పనిచేసిన వకుల్ జిందాల్, ప్రస్తుత ఎస్పి ఏ ఆర్ దామోదర్ ఆటో యూనియన్ నాయకులకు, ఆటో వారికి ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి మీరంతా తీరుమార్చుకోవాలని చెప్పినా సరే వీరు మారే పరిస్థితి కనబడటం లేదు. ఎటుచూసినా ఆటోలతో పట్టణమంతా రద్దీ కనబడు తుంది. ఇక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అయితే చెప్పనలవి కాదు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏకంగా ఒక పోలీస్ స్టాఫ్ ఏర్పాటు చేసి నిరంతరం మైక్ లో చెప్పినాసరే తీరుమారడం లేదు. ఆర్టీసీ అవుట్ గేట్ వద్ద నుండి ఇన్ గేట్ మీదుగా ఎస్ వి ఎన్ లేక్ ప్యాలస్ వరకు నిరంతరం ఆటోలు రోడ్డుపైనే ఉంటాయి. గతంలో హోటల్ మయూర వద్ద పోలీస్ బీట్ ఉండేది గాని ప్రస్తుతం దీన్ని తీసివేయడంతో ఇక్కడ ఆటోవాలా పరిస్థితి తిరుగు లేకుండా పోయింది. ఇక పట్టణంలో ప్రధాన ప్రాంతాలైన కోట, గంట స్తంభం, మూడు లాంతర్లు, టాక్సీ స్టాండ్, వినాయకుడి కోవెల తదితర ప్రాంతాల్లో నిరంతరం రద్దీ కనబడుతూనే ఉంది. ముఖ్యంగా మూడు లాంతర్ల నుండిగంటస్తంభం మీదుగా కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు అలాగే ఇటు గంట స్తంభం నుంచి టాక్సీ స్టాండ్ వరకు వెళ్లే ప్రాంతాల్లో నిరంతరం రద్దీ కనబడుతుంది. వాహనాలను ఎక్కడకక్కడ పార్కింగ్ పార్కింగ్ చేయడం వల్ల ద్విచక్ర వాహనాలే కాకుండా నడిచి వెళ్లే వారి పరిస్థితి కూడా తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. పట్టణంలో చుట్టు పక్కల ఉన్న గ్రామ వాసులంతా ఎక్కువగా మార్కెట్ చేసుకొని ప్రాంతమైన గంటస్తంభం ప్రాంతంలో నిరంతరం ఆటోలతో, తోపుడుబండ్లతో నిరంతరం రద్దీ కనబడుతుంది. ముఖ్యంగా ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ పక్కనే ప్రయా ణికుల కోసం ఆటోలను నిలపడంతో అక్కడ అంతా రద్దీ ఏర్పడు తుంది. ప్రతినెల ఏదో ఒక పండగ ఉండడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలతోపాటు పట్టణవాసులంతా ఏ సామాన్లు కొనేందుకు అయినా సరే గంటస్తంభం వద్దకు రావడం ఆనవాయితీగా మారింది. అటువంటి సమయంలో ఇక ఆ ప్రాంతం చూడనవసరం లేదు. ఇక ట్రాఫిక్ సిగ్నల్ పడేటప్పుడు ఫ్రీ లెఫ్ట్ కు వెళ్లాలంటే కనీసం అంబులెన్స్ కు కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా బాలాజీ జంక్షన్, ఎత్తు బ్రిడ్జి, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ తదితర ప్రాంతాలలో అయితే ద్విచక్ర వాహనం ఆటోలు సైతం ఫ్రీ లెఫ్ట్ ప్రాంతాలలో వాహనాలను నిలుపుదల చేస్తుంటారు దీంతో అత్యవసరమైన అంబులెన్సు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోతుంది. అయితే ఇక్కడ పోలీసులు కాస్త గట్టిగా విధులు నిర్వహిస్తే ఈ సమస్య కాస్త తగ్గే అవకాశం ఉంది. పట్టణంలో నిరంతరం ట్రాఫిక్ సమస్యకు కారణం సరైన ప్రాం తాల్లో పార్కింగ్ ప్లేసులు లేకపోవడం వల్ల లేనని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక ట్రాఫిక్ పోలీస్ కూడా తమ విధులను సమర్థ వంతంగా నెరవేరిస్తే కొన్ని కొన్ని సమస్యలు ఏర్పడే అవకాశం ఉండదని గుసగుసలాడుకుంటున్నారు.

పార్కింగ్ సౌకర్యం లేక ట్రాఫిక్ సమస్యలు

పట్టణంలో సరైన పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల వాహనాలు ఎక్కడకక్కడ పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడు తుంది. ఆటో వాళ్లకు, తోపుడుబల్లుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ట్రాఫిక్ సమస్య లేకుండా చూసేందుకు ప్రయత్నం చేస్తాం.

- సిహెచ్ సూరినాయుడు ట్రాఫిక్ సిఐ.

గరివిడి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - గరివిడి:గరివిడి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఉదయం ఎస్పీ ఏ ఆర్.దామోదర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసు రిజిస్టర్లు, సీజ్ పుస్తకాలు, తదితర విభాగాలను ఆయన సమీక్షించారు. సిబ్బంది విధి నిర్వహణ తీరును పరిశీలించి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, ఎస్సై బి. లోకేశ్వరరావు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, ప్రజా సేవా రికార్డులు పరిశీలించి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచనలు జారీ చేశారు.

రౌడీ షీటర్లకు సీఐ కౌన్సెలింగ్ - చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రాజాం:రాజాం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై నిశితంగా నిఘా కొనసాగుతుందని, సామాజిక శాంతి భద్రతను భంగపరచే అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాజాం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ స్పష్టం చేశారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లతో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో పట్టణంలోని పలువురు రౌడీ షీటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ కె.అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో వారిపై నమోదైన కేసులు, ప్రస్తుతం వారు చేస్తున్న పనులు, వారి ప్రవర్తన వంటి అంశాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.సీఐ వారిని హెచ్చరిస్తూ "పోలీసుల నిఘా ఎప్పుడూ ఉంటుంది. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అరెస్టులు, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు. సమాజంలో మంచి వ్యక్తులుగా మారేందుకు ఇది సరైన సమయం. మీ కుటుంబాల గౌరవం కోసం సత్ప్రవర్తనతో ముందుకు సాగండి," అని సూచించారు.ఆత్మపరిశీలన చేసుకుని నేరాలకు దూరంగా ఉండాలని, సమాజంలో మార్పు తీసుకురావడంలో పోలీసులు సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పోలీసు వ్యవస్థ కేవలం శిక్షించడానికే కాక, మార్పు దిశగా నడిపించడానికే కౌన్సెలింగ్ నిర్వహిస్తుందని చెప్పారు

కళాశాలలో ప్రారంభమైన క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రయోగశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : క్వాంటమ్ కంప్యూటింగ్ నేటి రోజులలో ఆధునాతనమైన పరిభాష సీతం కళాశాలలో విద్యార్థులకు ఈ సరికొత్త రంగంలో ప్రవేశం కల్పించడానికిగాను క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రయోగశాల ఏర్పాటు చేయడమైనది. "కొత్త పోకడలను పుణికి పుచ్చుకోవడం లోనూ, విద్యార్థులకుఅవగాహనావకాశాలూపరిశోధనావకాశాలూ కల్పించడంలో సీతం కళాశాల ఎప్పుడూ ముందంజలో వస్తూనే ఉంటుందని"కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా సభనుద్దేశించి ప్రసంగిస్తూ "కేవలం పాఠ్య పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా నైపుణ్యమూ, సృజనాత్మకతా పెంపొందించే దిశలో విద్యార్థులను నడిపించడమే సీతం ధ్యేయమని" కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు తెలిపారు.విద్యార్థులు ఈ ప్రయోగశాలను సద్వినియోగం చేసుకుని అద్భుత విజయాలను కైవశం చేసుకోవాలని కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ద్వివేదుల వేంకట రామమూర్తి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేయడానికి కీలక కృషి చేసిన, డీన్ రిసెర్చ్ , డెవలప్‌మెంట్ డాక్టర్ జాన ప్రసూన తన హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా జరిగిన పూజా ఆరంభం కార్యక్రమాలలో సీతం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈశ్వర్ కౌశిక్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన ,విద్యార్థి విభాగాల ఇన్చార్జ్ ఈశ్వర్ కౌశిక్ జన్మదినాన్ని వైసిపి యువజన, విద్యార్థి విభాగాల నాయకులు నిర్వహించారు. ముందుగా మూడు లాంతర్ల వద్ద ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో కౌశిక్ ఈశ్వర్ పేరున ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం ఆలయ ఆవరణలో జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువజన విద్యార్థి విభాగాల నాయకుల సమక్షంలో పేదలకు రగ్గులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యువజన విద్యార్థి విభాగాల నాయకులు మాట్లాడుతూ కౌశిక్ ఈశ్వర్ జన్మదిన పురస్కరించుకొని నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ యువజన,విద్యార్థి విభాగాల ఇన్చార్జ్ బోడసింగి ఈశ్వరరావు, పట్టణ యువజన విభాగాల అధ్యక్షులు భార్గవ్, పంచాయతీ యువజన విభాగాల అధ్యక్షులు మహేష్, యువజన విభాగ నాయకులు లక్ష్మణ్, సురేష్, ఉమా, నవీన్, ధనరాజ్ తో పాటు విద్యార్థి విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతులమీదుగా "2వ రైతు సమ్మేళనం" ప్రారంభం

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్ :వ్యవసాయ రంగంలో ఆధునిక స్థిరత్వం మరియు అభివృద్ధికి దోహదపడాలనే లక్ష్యంతో సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్కూల్ ఆఫ్ స్మార్ట్ అగ్రికల్చర్, విజయనగరం వారి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో "2వ రైతు సమ్మేళనం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభం. ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతులు స్థిరమైన పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాలి" అని అన్నారు. సమ్మేళనంలో వ్యవసాయరంగానికి సంబంధించిన పలు నూతన సాంకేతిక పద్ధతులు, యంత్రాలు, పరికరాలు ప్రదర్శించిన స్టాల్స్‌ను ఆమె సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.యూనివర్సిటీ ప్రతినిధులు రైతు సమ్మేళనం ఉద్దేశ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు, వ్యవసాయ నిపుణులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినీ ప్రతిభ జిల్లాస్థాయిలో తృతీయ స్థానం

విశాలాంధ్ర-గజపతినగరం:జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తన ఉత్తమ ప్రదర్శన ద్వారా ప్రతిభ కనబరిచింది. కీర్తన తయారుచేసిన ఎగ్జిబిట్ కి జిల్లా స్థాయిలో తృతీయ స్థానం దక్కింది. శుక్రవారం విజయనగరంలో జరిగిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల నుంచి విద్యార్థినీలు తాము సొంతంగా తయారు చేసిన నైపుణ్యాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వీటిని జిల్లా కమిటీ పరిశీలించి ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలకు ఎంపికలు చేసింది. ఈ మేరకు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ వి. రామారావు తృతీయ స్థానంలో నిలిచిన గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని కీర్తనకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసినట్లు వ్యవసాయ శాస్త్ర ఉపాధ్యాయురాలు బి.రూప్సి తెలిపారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.హెచ్. రమేష్ కుమార్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని కీర్తనను ,ఉపాధ్యాయురాలు బి. రూప్సిని అభినందించారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర -గుర్ల: గుర్ల పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్ శనివారం అకస్మాకగా తనిఖీ చేశారు. స్టేషన్లో పలు రికార్డులను, గ్రామాల్లో శాంతి భద్రతపై సిబ్బందికి సూచనలు చేశారు. మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులపై ప్రజలకు వివరించాలని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను పరిష్కరించాలని. సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డీఎస్పీ రాఘవులు , సిఐ శంకర్రావు, ఎస్సై నారాయణరావు ఉన్నారు

అనధికార మద్యం విక్రయంపై దాడులు

విశాలాంధ్ర -భోగాపురం:మండలంలో సవరవిల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై దాడులు జరిపి, ఒకరిని ఆరు మద్యం బాటిళ్లతో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు అనధికార మద్యం విక్రయాలు, కొనుగోళ్లు చేయవద్దని హెచ్చరించారు. కేవలం ప్రభుత్వ అనుమతితో ఉన్న దుకాణాల వద్ద ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా ధృవీకరించిన మద్యం మాత్రమే కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో సిఐ రవికుమార్, ఎస్సై చంద్రమోహన్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ప్రతాప్, కానిస్టేబుల్స్ మహేష్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలు చేయండి

ఎంఈఓ పి.బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం లో అందిస్తున్న మెనూ సక్రమంగా అమలు చేయాలని ఎంఈఓ పి.బాల భాస్కరరావు అన్నారు. మండలంలోని వ్యాపాడ జిల్లా పరిషత్ హై స్కూల్ కృష్ణా రాయుడుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వంట చేసేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలని పథకం నిర్వాహకులకు తగు సూచనలు, సలహాలు అందించారు.

విభిన్న ప్రతిభావంతుల శాఖకు రెగ్యులర్ ఏడిని నియమించండి

-స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్ డిమాండ్

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : జిల్లా విభిన్న ప్రతిభావంతుల,వయో వృద్ధుల,హిజ్రాల సంక్షేమ శాఖకు రెగ్యులర్ ఏడిని నియమించాలని జిల్లా స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు డిమాండ్ చేశారు.శనివారం ఉదయం స్థానిక పెద చెఱువు గట్టుపై ఉన్న దుర్గా ఆలయ ప్రాంగణంలో జరిగిన విజయదుర్గా దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల శాఖకు రెగ్యులర్ ఏడి లేకపోవడం,కార్యాలయంలో కూడా సరైన సమాచారం ఇచ్చే ఉద్యోగులు లేకపోవడంతో దివ్యాంగులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడానికి సరైన సమాచారం లేక జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఆ శాఖకు రెగ్యులర్ ఏడిని నియమించాలని విజయనగరం జిల్లా స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు డిమాండ్ చేశారు.ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల శాఖకు నిధులు మంజూరు చేస్తున్నా రెగ్యులర్ ఏడి లేకపోవడం,నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో విశ్రాంత ఉద్యోగుల హవా కొనసాగుతోందని, నిధులు దుర్వినియోగం జరుగుతుందని ఆరోపించారు.మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణ ప్రచార కార్యక్రమం కోసం జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖకు సుమారు 5లక్షల నిధులు మంజూరై ప్రస్తుత ఇన్చార్జి ఏడి ఖాతాలో జమ అయినప్పటికీ ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకుండా విశ్రాంత ఉద్యోగుల సహకారంతో ఆ నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు.జవాబుదారీతనం లేకపోవడంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని, ఉన్నతాధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడం దురదృష్టకరమని,వెంటనే విభిన్న ప్రతిభావంతులకు న్యాయం జరగాలంటే రెగ్యులర్ ఏడిని నియమించాలని,తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మంజూరైన ఫించన్లు అర్హులైన వారికి రద్దైతే వాటిని పునరుద్ధరణకు సంఘం పని చేయాలని కోరారు.సంఘంలో ఉన్న ప్రతీ సభ్యునికి తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి సహకార భారతి ద్వారా సహకరిస్తామని హామీ ఇచ్చారు.సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దవడ కొండబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బలరాం, సలహాదారుడు కరక వేంకటరమణ,నాయకులువివియన్‌మూర్తి,రామినాయుడు,ఘణ,చందు,రమ్య,గౌరి,రాధాక్రిష్ణ,మాత్రుభూమి సేవా సంఘం సభ్యుడు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

లెండి కళాశాలలోఉచిత నేత్ర పరీక్షా శిబిరం

విశాలాంధ్ర-డెంకాడ: మండల కేంద్రంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ ఎస్ యూనిట్ సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత నేత్ర పరీక్షా శిబిరాన్ని దువ్వుపేట ప్రత్యేక సేవ శిబిరం లో భాగంగా నిర్వహించింది. ఈ శిబిరం, విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ నేత్ర ఆసుపత్రితో కలిసి, దువ్వుపేట ఎం.పి.పి. పాఠశాలలో ఏర్పాటు చేయబడింది.? ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా గ్రామస్థులు, ముఖ్యంగా వృద్ధులు, దృష్టి లోపాలు, ముత్యబిందు, గ్లాకోమా వంటి సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శంకర్ ఫౌండేషన్ నిపుణుల వైద్య బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు మరియు స్థానికులకు అవగాహన కల్పించడంలో సమర్థవంతంగా సేవలందించింది.? చిన్న చిన్న దృష్టి సమస్యలతో ఉన్న వారికి శిబిరంలోనే ఉచిత మందులు అందించగా, తీవ్ర సమస్యలు ఉన్నవారిని మరింత వైద్య సహాయం కోసం సూచించారు. ముత్యబిందుతో బాధపడుతున్న 50 మందికి పైగా రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు శంకర్ ఫౌండేషన్ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. శిబిరం అనంతరం అనుసరణ కోసం స్వచ్ఛంద సేవకులు ఆరోగ్య రికార్డులు నమోదు చేశారు.? ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రవీ తేజ మార్గదర్శకత్వంలో, అధ్యాపకులు అజీజ్ మరియు విద్యార్థి వాలంటీర్లు యశ్వంత్, తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జనని, షాజిద్ తదితరులు నిర్వహించారు.

లారీ ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభం

సకాలంలో విద్యుత్ నిలిపివేతతో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర -శృంగవరపుకోట: మండలంలోని పెద్దఖండేపల్లి గ్రామంలో లారీ ఢీకొనడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయిన ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది సకాలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కొత్త స్తంభం ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేయబడగా, రాత్రి అయినా విద్యుత్ రాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.గ్రామస్థులు మాట్లాడుతూ, గ్రామంలోని సిసి రోడ్లపై కొంతమంది ఆక్రమణలు చేసి మరుగుదొడ్లు, ఇంటి మెట్లు నిర్మించడంతో పాటు రోడ్డుమీద మంచినీటి బోర్లు తీయడం వలన రోడ్డు వెడల్పు తగ్గిపోయిందని తెలిపారు. ఫలితంగా వాహనాలు వెళ్లడానికి స్థలం తక్కువగా ఉండి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఇలాంటి ఆక్రమణలపై ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని గ్రామస్థులు విమర్శించారు. చెరువులు, రోడ్లపై జరుగుతున్న ఈ ఆక్రమణలపై మండల అధికారులు తక్షణమే చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు నివారించవచ్చని వారు కోరారు.

పరిశుభ్రము చేసిన నీరు సప్లై చేయండి

వబ్బిన సన్యాసినాయుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట:ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు మీడియాతో మాట్లాడుతూ తిమిడి, వని, వేచలపూడి గ్రామాలకు గతవారం రోజులుగా త్రాగునీరు,ఎర్రని రంగు, మట్టి వాసనతో కొలాయిల నుండి నీరు విడుదల అవుతుందని దీని వలన నీరు త్రాగిన ప్రజలు రోగాలబారిన పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున తక్షణమే స్పందించి, అధికారులు ,తాటిపూడి యొక్క ప్యూరిఫైడ్ వాటర్ ట్యాంక్ ఉన్న కృష్ణాపురం లో నీరు ప్యూరిఫై చేసి విడుదచేయాలని పలువురు మహిళలు జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేసారు లేనిచో ఆందోళన చేపడతామని అధికారులను హెచ్చరించారు .

ప్రభాస్ యోజన కార్యక్రమంలో బీజేపీ నాయకులు

విశాలాంధ్ర -శృంగవరపుకోట : పట్టణంలో ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు మరిస శ్రీను ఆధ్వర్యంలో పైడిమాంబ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కమిటీ సభ్యులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీని వచ్చే స్థానిక ఎన్నికలకు సిద్ధమవ్వాలని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు మరియు ఆత్మ నిర్భార్ కార్యక్రమం లో భాగంగా ఇంటింటా సాధ్యమైనంత వరకు స్వదేశీ వస్తువుల్ని వాడాలని ప్రతిజ్ఞ చేశారు మరియు ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో ప్రతి షాప్ మీద స్వదేశీ స్టిక్కర్ అంటించారు ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి అప్పారావు, సిహెచ్.ఆర్.కే.ప్రసాద్ కొట్యాడ లోకాభి రామకోటి, శ్రీను డాక్టర్, వారధి చిరంజీవి యాదవ్, దొడ్డి సూర్యారావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : పట్టణంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాలను శనివారం మలిచెర్ల ,సుంకర పేట గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ కే నిర్మల, మలచర్ల సర్పంచ్ టి. రమాదేవి, సుంకరి పేట సర్పంచ్ ఎస్. విజయలక్ష్మి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బి దామోదర్ రావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు వారం రోజులపాటు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను గ్రామాలలో నిర్వహించి ప్రజలకు చైతన్య పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పి ఓ లు పి. మురళీకృష్ణ, ఎం.మౌళింద్ర తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర -మెరకముడిదాం:రాష్ట్రప్రభుత్వంనిర్వహిస్తున్న పాఠశాల స్థాయి ఆటల పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు మండలంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. 800 మీటర్ల విభాగంలో యల మంచిలి ప్రసాద్,400 మీటర్ల విభాగములో బూటు చందు, నాబాన శాంతారావు, 200 మీటర్ల విభాగంలో సుంకరి నవీన్ ఎంపికయ్యారు. వీరంతా మండల, డివిజన్ మరియు జిల్లాస్థాయి పరుగు పందెం పోటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపిక కాబడిన ఈ నలుగురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి సూర్యనారాయణ పిడి పి. పార్థసారథి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా నిర్వహించిన వార్షిక స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-రాజాం: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజాం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు తో పాటు ఆటపాటలలో కూడా ముందుండాలని ఆయన సూచించారు. అనంతరం విజయనగరం, మన్యం జిల్లాల రీజనల్ అధికారి వి.శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకరరావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యం కావాలంటే వ్యాయామం తప్పనిసరి అని అప్పుడే ఎటువంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు ముందుకు వెళ్లగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ ఆకృతులు జానపద నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి. ఆటలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లను సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. అశోక్ కుమార్ చేతుల మీదుగా అందించారు .ఈ కార్యక్రమంలో,కోఆర్డినేటర్ బాలరాజు, డీన్లు సుదర్శన్, శ్రీనివాస్, జామి వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఏవోఎల్లం నాయుడు, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు వాసు నాయుడు, రాజు, ప్రైమరీ ఇన్చార్జ్ సరోజిని, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ జగదీశ్వరి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం కొండకరకం గ్రామంలో ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామ పరిసరాలలో పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడానికి స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి 100 పండ్ల మొక్కలను నాటారు. అదనంగా, పచ్చదనం మరియు పర్యావరణ సమతుల్యత వైపు గ్రామస్తులను ప్రేరేపించడానికి 100 పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. మొక్కల రక్షణ మరియు ఆరోగ్యకరమైన పెరుగుదల కోసం 50 మొక్కల గార్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ - జేఎన్టీయూ-గురజాడ విజయనగరం నోడల్ ఆఫీసర్ ఎస్. సతీష్ కుమార్, సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.వి.ఎస్.రాజు సమన్వయం చేశారు. కార్యక్రమంలో సీతం కళాశాలకు చెందిన 60 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఇతర అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం

22 మంది లబ్ధిదారులకు రూ.12లక్షల90 వేల చెక్కుల పంపిణీ

ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - వేపాడ : పేద,మధ్యతరగతి వర్గాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఉపశమనంగా నిలుస్తోందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. లక్కవరపుకోట క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత, నియోజకవర్గంలో పలు దఫాలుగా కోట్ల రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశాము.ఈ నిధి పేదలకు,మధ్యతరగతి వర్గాలకు నిజమైన అండగా నిలుస్తోంది. ఎన్టీఆర్ ఆరోగ్య సేవా పథకం వర్తించని వ్యాధులకు రిలీఫ్ ఫండ్ ద్వారా సకాలంలో సాయం అందుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ.12లక్షల 90వేల54లు విలువైన చెక్కులు పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ గుంటపల్లి దేముదు నాయుడు,ఏఎంసీ డైరెక్టర్ ఎర్ర లక్ష్మి, సీనియర్ నాయకులు దోకుల అచ్చెం నాయుడు, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జీలు ఇందుకూరి శ్రీను రాజు,జామి అప్పల నాయుడు, కూనిరెడ్డి రాము, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్, కొట్యాడ రాముడు, డెక్క దేముడు నాయుడు, సూర్యం,గొర్రిపోటు రాము,జాగరవు రాము,ఎడ్ల పైడి రాజు,జనపురెడ్డి శ్రీను,కొట్నీ బంగారు నాయుడు, పుట్టా శ్రీను,శివ,గొంప దుర్గా ఉమేష్, మోపాడ కోటి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రక్షణ గోడలు

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి పట్టణంలోని బ్రిడ్జిపై ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు ప్రస్తుతం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి. ఒకప్పుడు భద్రత కోసం నిర్మించిన ఈ గోడలు ఇప్పుడు శిథిలావస్థలోకి జారిపోయి, ఎప్పుడైనా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. పలుమార్లు స్థానిక ప్రజలు, వాహనదారులు, పాదచారులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఎవరూ పట్టించుకోని నిర్లక్ష్య వైఖరి ప్రాణాపాయ పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రస్తుతం ఆ గోడలు పగుళ్లు పడి, రాళ్లు ఊడిపోతూ, కేవలం కొన్ని కర్రలతో కట్టి ఉంచిన దృశ్యం చూస్తేనే భయమేస్తోంది. ఆ ప్రదేశంలో చిన్నపిల్లలు, వృద్ధులు, విద్యార్థులు రోజూ రాకపోకలు సాగిస్తున్నారు. ఎప్పుడు కూలిపోతుందో అనే భయంతో ప్రజలు ప్రతి అడుగు భయంతో వేస్తున్నారు. ఈ బ్రిడ్జి కింద నిత్యం వేలాదిమంది వాహనదారులు, పాదచారులు, వ్యాపారులు తిరుగుతుంటారు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణనష్టం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ అంశాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా సరే, స్పందన లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. అధికారులు ఒకసారి పరిశీలించి ఉంటే, ఆ ప్రదేశం ఎంత ప్రమాదకరంగా మారిందో గ్రహించగలుగుతారు అని ప్రజలు చెబుతున్నారు.రోడ్డు పక్కన సేఫ్టీ గోడలు లేకపోవడం, పాదచారులకు రక్షణా వలయాలు లేకపోవడం వల్ల చిన్నపాటి తప్పిదం జరిగినా పెద్ద ప్రమాదానికి దారి తీసే పరిస్థితి ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా ఎవరూ చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం.ప్రజలు ఇప్పుడు ఏకస్వరం గా డిమాండ్ చేస్తున్నారు ు అధికారులు వెం టనే గరివిడి బ్రిడ్జి పై ఇరువైపులా ఉన్న గోడలను పునరుద్ధరించి, సురక్షితమైన సేఫ్టీ గోడలు నిర్మించాలని. లేకపోతే ఎప్పుడైనా జరిగే ప్రమాదానికి వారు మాత్రమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని గరివిడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్నార్తుల క్షుద్బాధలను తీర్చే పుణ్య కేంద్రాలుగా అన్న క్యాంటీన్లు

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలో అన్నార్తుల క్షుద్బాధలను తీర్చే పుణ్య కేంద్రాలుగా అన్న క్యాంటీన్లు అలరారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అన్న క్యాంటీన్లు నగరంలో మూడు చెట్ల ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, గోషాసుపత్రి, నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలో వీటిని ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ బాధ్యతను నగరపాలక సంస్థకు అప్పగించారు. దీంతో కమిషనర్ పల్లి నల్లనయ్య ప్రత్యేక శ్రద్ధ కనపరిచి అన్న క్యాంటీన్ల ఔన్నత్యాన్ని మరింతగా పెంచేదిశగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం అన్న క్యాంటీన్లను సందర్శించడం దినచర్యగా మార్చుకున్నారు. అనునిత్యం వాటిపై పర్యవేక్షణ ఉండే విధంగా చొరవ చూపుతున్నారు. దీంతో పేద ప్రజలకు పట్టెడన్నానే కాదు అల్పాహారాన్ని కూడా పరిశుభ్రతతో అందిస్తున్నారు. అంతేకాదు అన్న క్యాంటీన్లు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నారు.. ఎక్కడా లేనివిధంగా భోజనశాలలను విస్తీర్ణం చేయడమే కాకుండా చుట్టూ షెడ్లు నిర్మించి ప్రశాంతంగా భోజనాలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను పరిశుభ్రపరుస్తున్నారు. తద్వారా పేదలకు శుద్ధ జలం అందుతోంది. ఎప్పటికప్పుడు ఆర్.ఓ వాటర్ ప్లాంట్ సిస్టంలను పర్యవేక్షిస్తున్నారు. వేడివేడి ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజల నుండి అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతిరోజు 3 అన్న క్యాంటీన్లలో 1500 మంది వరకు అల్పాహారాన్ని, 1700 మంది వరకు మధ్యాహ్నం భోజనాన్ని, 800 వరకు రాత్రి భోజనాన్ని స్వీకరిస్తున్నారు. మంచి ఆహారంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఇంటి వద్దనే భోజనాలు చేస్తున్నట్లుగా భావిస్తున్నామని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రైతులు ఆదాయం రెట్టింపు కావాలి

వినూత్న పద్ధతుల్లో పంటలు పండించాలి : మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్రంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి సెంచూరి యన్ విశ్వవిద్యాలయం దోహదపడాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన -రెండో రైతు సమ్మేళనం- కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అది లాభసాటిగా మారేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని విశ్వవిద్యాలయం రైతులకు అందించాలన్నారు. ఇక్కడ వ్యవసాయంతోపాటు అనుబంధ పరిశ్రమలైన పందుల పెంపకం వంటి వాటి ద్వారా కూడా రైతులు ఇతర మార్గాలలో ఆదాయం పొందవచ్చని అన్నారు. రైతులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ మట్టి లేకుండా వ్యవసాయం, గాలితో పంటలు పండించడం వంటి అత్యధిక విలువైన పంటలు సాగు చేయవచ్చని అన్నారు. వీటిని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టామన్నారు. విద్యావంతులైన యువకులు ఇటువంటి పద్ధతుల్లో పంటలు పండించవచ్చన్నారు. ఏడాదికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు. విజయనగరం, గజపతినగరం, నెల్లిమర్ల నియోజకవర్గాలలో గ్రామాలను దత్తత తీసుకొని నూతన పద్ధతులను అక్కడ రైతులకు వివరిస్తామన్నారు. మరో గౌరవ అతిథి విజయనగరం ఎమ్మెల్యే అధితి గజపతిరాజు మాట్లాడుతూ ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి నాలుగేళ్లలోనే మంచి కోర్సులను ప్రవేశపెట్టడమే గాకుండా రైతులను ఉపయోగపడేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ పరిణామమన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మరో గౌరవ అతిథి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జనసేన నేత లోకం ప్రసాద్ వివిధ ల్యాబ్ లను విద్యార్థుల స్టాళ్లను తిలకించి అభినందించారు. రైతులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా సిటి స్కాన్ మోడల్ ల్యాబ్, ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చేతుల మీదుగా మరో రెండు ల్యాబ్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి విశ్వవిద్యాలయం అమలు చేస్తోన్న కార్యక్రమాల గురించి వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాదిమంది రైతులు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ ఉత్పత్తులను

విద్య, వైద్యం ప్రజలకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12 న వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీలు

వైయస్సార్సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యా, వైద్యం ప్రజలకు కూటమి ప్రభుత్వం దూరం చేస్తుందని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈనెల 12న వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రజల కనీస హక్కుని గాని ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు.దీనికి సంబంధించి కోటి సంతకాల సేకరణ ఇప్పటికే మొదలయ్యింది. ప్రజలలో విశేష స్పందన వచ్చిందన్నారు.అమరావతి నిర్మాణానికి ఒకవైపున వేల కోట్లు అప్పులు తెస్తున్నారని, మరొకవైపు గత 17 నెలల్లో 2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేయడం జరిగిందన్నారు . కానీ ఒక మెడికల్ కాలేజీకి 500 కోట్లు ఈ ప్రభుత్వం ఎందుకు కేటాయించలేకపోయిందని ప్రశ్నించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం ప్రారంభించిన ఆరోగ్యశ్రీని ప్రస్తుతం ఆపేయడం అన్యాయమన్నారు దీనివల్ల డయాలసిస్ పేషెంట్లుదిక్కులేనివారయ్యారన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతిసారి భోగాపురం ఎయిర్పోర్ట్ వద్దకు వెళ్లి ఫోటోలు దిగి , 91 శాతం పనులు పూర్తి అయ్యాయని అసత్యాలు చెప్పడం జరుగుతుందన్నారు.మా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఈ ఎయిర్పోర్టుకు సంబంధించి 2,203 ఎకరాల భూ సేకరణ చేశామన్నారు.527 నిర్వాసిత కుటుంబాలకు పరిహారాన్ని అందించామని మా హాయంలో 23% పనులు పూర్తి చేశామన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ ఎయిర్పోర్టుకు సంబంధించి కొత్తగా ఏమైనా అనుమతులు గాని, నిర్మాణాలు గానీ చేపట్టిందా అని ప్రశ్నించారు. ఇటీవల సంభవించిన తుఫాన్ ధాటికి జిల్లాలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటికి సంబంధించి పంట నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అంచనా వేసి , ప్రభుత్వానికి నివేదించాలన్నారు. కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు నేక్కల నాయుడు బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇప్పలి అనంత్ , నరసింహ మూర్తి, గొర్ల రవి, వేణు, వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను వ్యాఖ్యలు హాస్యాస్పదం

డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్ : కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని డిసిసిబి చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ మజ్జి శ్రీనివాసరావు భోగాపురం విమానాశ్రయం కోసం భూసేకరణ చేసింది వైకాపా ప్రభుత్వమని, టిడిపి ప్రభుత్వం ఏమీ చేయలేదని మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు.గత చరిత్ర చూస్తే భోగాపురం విమానాశ్రయం రాకూడదని మాట్లాడిన వ్యక్తి జగన్ మోహనరెడ్డి ని, అంతే కాకుండా భూసేకరణ అంత తెదేపా ప్రభుత్వం చేసి, 2019 లో శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు.కానీ అందులో కొంతమంది వైసిపి నాయకుల భూములు ఉంటే వారితో కేసులు పెట్టించి నిర్మాణ పనులు జరగకుండా అడ్డుకున్నది వైసిపి అని విమర్శించారు. వైసిపి ఐదేళ్ల అధికారంలో ఉండి విమానాశ్రయాన్ని ఎందుకు చిత్తశుద్ధితో నిర్మించలేదని, ప్రజలకు ఎందుకు అంకితం చేయలేదని ప్రశ్నించారు. మరో ఏడాదిలో విమానాశ్రయం నిర్మాణం పూర్తి చేసి మా ప్రభుత్వం ప్రజలకు అంకితం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా గతంలో వైసిపి నుండి 22 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రామ్మోహన్ నాయుడులా కానీ, పెమ్మసాని చంద్రశేఖర్ లా కానీ, భరత్ లా కానీ ప్రజలకోసం ఏనాడైనా లోక్ సభలో మాట్లాడారా? తెలుగుదేశం పార్టీ తరపున ఉన్న కేంద్ర మంత్రులు గాని ఎంపీలు గానీ బాగా చదువుకున్నవారు , వారికి ప్రాజెక్టులు పట్ల, ప్రజాసమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్నదని, రామ్మోహన్ నాయుడు భోగాపురం విమానాశ్రయాన్ని ఎప్పటికప్పుడు సందర్శించి, మీడియా ద్వారా ప్రజలకు ఎంతవరకు పనులు జరిగాయి తెలియజేయడం తప్పేముందని, అలా చెబితే మీకు వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నిస్తున్నానన్నారు. ..

ఉపాధ్యాయులకు పిఎఫ్ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - రామభద్ర పురం: ఉపాధ్యాయులు అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును ప్రభుత్వం చెల్లించక పోవడం ఎంతవరకు సమంజసం అని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ జెసి రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ భవిష్యత్తు అవసరాల కోసం ప్రతినెల పిఎఫ్ రూపంలో కట్ అవుతున్న డబ్బులను ప్రభుత్వము చెల్లించకపోతే తమ అవసరాలు ఎలాగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పిల్లలకు వివాహ సమయంలో, లేదా గృహ నిర్మాణ సమయంలో, లేదా విద్యార్థులు ఫీజులు చెల్లించేందుకు ఆ డబ్బులు ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చపోలేదు సరే కదా తమ దాచుకున్న డబ్బును కూడా ఇవ్వకపోవడం ఇది ఎక్కడ అన్యాయమని అన్నారు.. మరో మూడు డిఏలు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని కూడా తక్షణమే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే ఉపాధ్యాయులు ప్రభుత్వంపై సమస్యల కొరకు నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి వేణు, కృష్ణం నాయుడు పాల్గొన్నారు.

శుభ్రం చేసిన నీటిని సరపరా చేయండి

విశాలాంధ్ర- శృంగవరపు కోట.: గ్రామాలలో ప్రజలకు పరిశుభ్రము చేసిన నీరు సప్లై చేయాలని కోరుతూ జనసేన పార్టీ నియోజకవర్గ నాయ కులు వబ్బిన సన్యాసి నాయుడు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తిమిడి, వసి , వేచలపూడి గ్రామాలకు గతవారం రోజులుగా త్రాగునీరు,ఎర్రని రంగు, మట్టి వాసనతో కొలాయిల నుండి నీరు విడుదల అవుతుందని ఇటువంటి నీరు త్రాగటం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ,తాటిపూడి యొక్క ప్యూరిఫైడ్ వాటర్ ట్యాంక్ ఉన్న కృష్ణాపురం నుండి పరిశుభ్రమైన నిరు విడుదచేయాలని పలువురు మహిళలతో కలసి జనసేన నేత వబ్బిన సన్యాసి నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేస్తామన్నారు.

జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్లో మెరిసిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్లో సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన ఈ విద్యార్థులు నవంబర్ 7న విజయనగరంలో జరిగిన పోటీల్లో రెండవ స్థానాన్ని దక్కించుకున్నారు.జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్లో ఐటీ విభాగంలో ఎం.అరవింద్, ఎన్.సాయి జితేంద్ర నాయుడు, ఆర్.చైతన్యలు, అలాగే అపారల్ విభాగంలో బీ.హెప్సిబా, పి.యామిని ప్రియా,ఎం.లాస్య, ఎం.కోమలి రెండవ స్థానాన్ని సాధించారు.ఈ విద్యార్థులు నవంబర్ 3న పాఠశాల స్థాయిలో జరిగిన స్కిల్ కాంపిటీషన్లో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికిఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రావడ ఈశ్వరరావు విద్యార్థులను అభినంది అభినందించారు.పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

లాభాల బాట లో బంతిపూల సాగు

విశాలాంధ్ర-రామభద్రపురం : ఈ బంతిపూలు సాగు చేస్తున్న రైతులు లాభాల బాట లో ప్రయాణిస్తున్నారు. మండలంలో ఆరికతోట రామభద్రపురం, బూసాయ వలస, సోం పురం చింతల వలస తదితర గ్రామాలలో రైతులు బంతిపూలను సాగు చేస్తున్నారు. కేటు ప్రస్తుతం 500 రూపాయల నుంచి 600 రూపాయల వరకు ధర పలుకుతుంది. కార్తీక మాసం కావడంతో అయ్యప్ప స్వామి భక్తులు బంతిపూలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఈ 41రోజులు కూడా అయ్యప్ప స్వాములు ఏదో ఒక గ్రామంలో అంబులం పూజలు చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు మామిడి లక్ష్మి 30 సెంట్లు బంతిపూలు సాగు చేసామని తెలిపారు. సాగుకు 8 ఎనిమిది వేల రూపాయలు ఖర్చయిందని అన్నారు. ప్రస్తుతం పంట 30000 వరకు వచ్చిందని అన్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో కొందరు రైతులు దెబ్బతిన్నారని అలాంటి వారికి కొంత నష్టం జరగవచ్చు అని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఏడాది బంతిపూలు సాగు రైతులకు సిరులు కురిపించిందని చెప్పుకోవచ్చు అని ఆమె అన్నారు.

ఆచూకీ తెలియని కొర్లాం గ్రామం నివాసి

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన సింగిడి అప్పల రావు వయసు 53 సంవత్సరాలు వృత్తి రీత్యా చేపల వ్యాపారి ప్రతిరోజు వలె చాపల వ్యాపారి ఇంటి వద్ద నుండి బయలుదేరి నేటి వరకు తిరిగి రాలేదు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సాయి కృష్ణ కేసు నమోదు పరిచి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

రెడ్క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్ : రక్తదాతలే నిజమైన ప్రాణ దాతలని డాక్టర్ జిబివి వెంకట్ అన్నారు.శనివారం శంకర మఠం దగ్గర గల శ్రీశ్రీ కోచింగ్ సెంటర్లో జర్నీ లైఫ్ సొసైటీ, శ్రీశ్రీ కోచింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు గాయత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ జి.బి.వి వెంకట్ పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదాతలునిజమైన ప్రాణదాతలన్నారు.ఈ కార్యక్రమంలో జర్నీ లైఫ్ సొసైటీ అధ్యక్షులు పి.కె.ఎల్ రాజు, స్వామి వివేకనంద నగరపాలక ప్రాథమిక ఉన్న ఉపాధ్యాయులు పొట్ల శ్రీనివాసరావు, రక్తదాత,ఆశ్రయ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు బి.రామకృష్ణా రావు, డాక్టర్ దుర్గాప్రసాద్ ,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.